క్లుప్తంగా

29న కంటి వైద్య శిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 9:00 గంటల నుంచి 11.30 గంటల వరకు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో ఏర్పాటు చేసినట్లు రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్‌నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆస్పత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగానే బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఆధార్, రేషన్, ఓటర్ కార్డు ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ వెంట తీసుకురావాలని, మరిన్ని వివరాలకు సెల్: 9440876556, 7386940480 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు పీఏసీఎస్‌లో సర్వసభ్య సమావేశం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)లో శుక్రవారం ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయంలో చైర్మన్ సత్తు భూపాల్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం(మహాజనసభ) నిర్వహిస్తునట్లు పీఏసీఎస్ సీఈఓ రవీందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు సంఘం లావాదేవీలు, 2025 అక్టోబర్ నుంచి 2026 మార్చి వరకు సంఘం అంచనా బడ్జెట్‌ను ఆమోదించుట గురించి సమావేశంలో చర్చించనునట్లు పేర్కొన్నారు. సంఘం పాలకవర్గంతోపాటు సంఘ సభ్యులు సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

లింగాల: జీఓ నంబర్ 28ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ గురువారం మండలానికి వచ్చిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణకు సీపీఎస్ఈయూ రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సందీప్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

కల్వకుర్తి రూరల్: జిల్లాలో దళిత, గిరిజనుల సమస్యలపై గురువారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందించారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఆలయ ప్రవేశం కల్పించాలి



తెలకపల్లి: మండలం కేంద్రంలోని జంగమోనిపల్లి గ్రామాన్ని గురువారం స్వేరోస్, కేవీపీఎస్ నాయకులు సందర్శించారు. దళితులను గుడి ప్రవేశాన్ని అగ్రకులస్తులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వేరో నెట్‌వర్క్ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి

కోడేరు: పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగలపల్లి నుంచి భూ నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేద్దాం

వంగూరు: బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు అన్నారు. గురువారం మండలంలోని రంగాపూర్‌లో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా వన్ కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో సతాచాటుతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, బీజేపీ నాయకులు కొండల్‌రెడ్డి, భీమయ్య, సైదులు, ఈశ్వర్, వెంకట్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

అచ్చంపేట రూరల్: అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను శుక్రవారం వేలం నిర్వహిస్తునట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ, ఎస్ఐ సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 12 వాహనాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనం కోసం రూ. 5 వేలు, మిగతా వాహనాల కోసం రూ. 20వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు డిపాజిట్ చెల్లించి అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు.

జగన్మాతకు జేజేలు



బల్మూర్ మండలంలో కొండనాగులలో పూజలు చేస్తున్న భక్తులు



లింగాలలో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కల్వకుర్తిలో మహిళలకు బహుమతుల ప్రదానం



కల్వకుర్తిలో కాత్యాయని రూపంలో వాసవిమాత



అచ్చంపేట భక్తమార్కండేయ శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



ఉమామహేశ్వరంలో..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం నాలుగో రోజు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలిచారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో కొలువుదీరిన అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఉమామహేశ్వరంలో కూష్మాండాదేవీగా అలంకరించారు. తాడూరు మండలంలో గుంతకోడూరులో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. కల్వకుర్తి, బిజినేపల్లి, కోడేరు, లింగాల, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, ఉప్పునుంతల, బల్మూరు కాత్యాయనిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు.



బిజినేపల్లి మండలం పాలెంలో..



ఉప్పునుంతలలో..



పెంట్లవెల్లి జటప్రోలులో..



పెద్దకొత్తపల్లిలో..



నాగర్‌కర్నూల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో



తాడూరు మండలం గుంతకోడూర్‌లో..

దీన్‌దయాళ్ జీవితం స్ఫూర్తిదాయకం



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నాగర్‌కర్నూల్ లో నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్: పండిట్ దీన్‌దయాళ్ జీవితం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలో మాజీ గువ్వల బాలరాజు నివాసం వద్ద పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గువ్వల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ స్ఫూర్తితో ముందుకెళ్తుందన్నారు. అనంతరం మొక్కనాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్‌గౌడ్, మంగ్యానాయక్, రేణయ్య, బాలాజీ, మహేందర్, శంకర్‌మాదిగ, వెంకటేష్, రవీందర్, చందు, రాజు, తేజస్విని, సౌమ్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొండనాగులలో..

బల్మూర్: మండలంలోని కొండనాగులలో బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బాలస్వామి, నాయకులు లింగమ్, శ్రీనువాసులు, గోపాలకృష్ణ, రామాచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, పరశురాం, వెంకటేష్, బండి మల్లేష్, గోపి, సందీప్, ధర్మేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కందనూలు: భారత జనసంఘ్ మాజీ అధ్యక్షుడు పండిత్ దీన్ దయాల్ జయంతిని జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ స్ఫూర్తితో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్ స్వచ్ఛభారత్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన లాంటి పథకాలు ప్రధాని నరేంద్రమోదీ తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్‌గౌడ్, ఆఫీస్ సెక్రెటరీ చందు, జిల్లా ఆఫీస్ కోశాధికారి రాజా రామేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జగదీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు పరుశరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుమల్, నాగరాజు, శివ, రాజు, రాములు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జామా మసీద్‌పై అంతస్తు స్లాబ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. మసీద్, దర్గా, ఈద్గాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 81 మందికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మార్కెట్ చైర్మన్ రమణారావు, మసీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖాదర్, మొహమ్మద్ సాదిక్ పాషా, యాకూబ్ బావజీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్, మాజీ కౌన్సిలర్స్ మహమ్మద్ నిజాం, మాజీ ముషావిరత్ కమిటీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

పెద్దముద్దునూరులో ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ నాణ్యత, సౌకర్యాలు, అవసరమైన సదుపాయాలపై సమగ్రంగా విచారణ చేసి, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా అధికారులకు సూచించారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కొల్లాపూర్ రూరల్: ప్రతిఒక్కరు పర్యావరణానికి పాటుపడాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. మండలంలోని కుడికిల్లలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సేవా పక్ష కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువు కట్టపై మొక్కలు నాటారు. మెడికల్ సీటు సాధించిన అరుంధతికి ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న సుధాకర్ రావు

బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా సురేష్‌బాబు

కందనూలు: బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా వేముల సురేష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు బిజ్జా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి. జగదీశ్వర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా శేఖర్‌గౌడ్, మహిళా కార్యదర్శిగా రమాదేవి, కోశాధికారిగా తిరుపతయ్య, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బయోసైన్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు డీఈఓ రమేష్‌కుమార్‌ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, ఏఎంఓ కిరణ్‌కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు వెంకటయ్య, రవీందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జాన్సీరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



మినీ లైబ్రరీలకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్/వెల్దండ/తెలకపల్లి/ఉప్పునుంతల/అచ్చంపేట రూరల్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. గురువారం కల్వకుర్తి మండలంలోని గుండూరులో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి, వెల్దండ మండలం రాచూర్‌లో గ్రంథాలయ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. తెలకపల్లి మండలంలోని పెద్దపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలలో నూతన మినీ లైబ్రరీలకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఉప్పునుంతల మండలంలోని ఈరట్వానిపల్లి సమీపంలో ఉన్న పురాతన ఆలయాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఎంపీ సందర్శించారు. అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్ అప్పశివ ఆధ్వర్యంలో నవంబర్ 16న అచ్చంపేటలో నిర్వహించబోయే ఉచిత సామూహిక వివాహాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ విడుదల చేశారు. వంగూరులో అంకుర్ బాలస్వామి నూతన గృహ ప్రవేశానికి ఎంపీ హాజరయ్యారు. డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ సంజీవ్‌కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృష్ణ, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, విజయకుమార్ రెడ్డి, ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

నానో యూరియా వినియోగించాలి



చంద్రకల్‌లో పంట నమోదును పరిశీలిస్తున్న డీఏఓ యశ్వంత్‌రావు



లింగాల శివారులో పంటల వివరాలను నమోదు చేస్తున్న ఏఈఓ రవికుమార్

పెద్దకొత్తపల్లి: యూరియా తగ్గించుకొని నానో యూరియాను వాడాలని డీఏఓ యశ్వంత్‌రావు కోరారు. మండలంలోని చంద్రకల్‌లో వానాకాలం పంటల సాగు వివరాల నమోదును గురువారం డీఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారులు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాలల్లో రైతులు సాగుచేసిన పంటలను పంట పొలాలకు వెళ్లి పరిశీలించి పంట నమోదును చేయాలని సూచించారు. రైతులు సాగు చేసిన పంటలను వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేయించుకుంటే వరి పంట కొనుగోలు కోసం రైతులకు టోకన్లు ఇచ్చేందుకు ఇబ్బంది ఉండదన్నారు. యూరియా వాడాకాన్ని తగ్గించుకొని నానో యూరియాను వాడాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బాలస్వామి పాల్గొన్నారు.

పంటల సాగు వివరాల నమోదు

లింగాల: మండలంలోని ఆయా గ్రామాలలో వానాకాలంలో సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయడంలో వ్యవసాయ శాఖ నిమగ్నమయ్యారు. గురువారం ఏఈఓలు తమ క్లస్టర్ల పరిధిలోని గ్రామాలలో క్షేత్రస్థాయిలో సందర్శించారు. సర్వే నంబర్ల వారిగా పంటల సాగు వివరాలను నమోదు చేశారు.

పిచ్చి మొక్కల తొలగింపు

లింగాల: ప్రభుత్వ ఆదేశం మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల సముదాయంలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అదే విధంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏపీఓ ఇమాంఅలీ, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



సెమినార్‌ను విజయవంతం చేయాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న లక్ష్మణచారి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో ఈ నెల 27న దేశ సమగ్రతలో భారత రాజ్యాంగం, ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగాల అంశాలపై సెమినార్ నిర్వహిస్తున్నామని ఐసీఈయూ కల్వకుర్తి కార్యదర్శి లక్ష్మణ చారి పేర్కొన్నారు. దీనికి సంబంధించి గురువారం కరపత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య, తిరుపతయ్యలు హాజరవుతారని వివరించారు. కార్యక్రమంలో హుస్సేన్ భాష, నాగేష్, శ్రీనివాసులు, రాజు, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు



పెద్దకొత్తపల్లిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి: స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.అలివేల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 74 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామి, నరేంద్రనాథ్, సీహెచ్‌ఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది మౌనిక, స్వప్న, జ్యోతి, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి , చెన్నయ్య , మల్లికార్జున్, అలివేల పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



ఆర్మీ జవాన్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

లింగాల: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్ గొడవర్ల రామును గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సన్మానించారు. దేశం కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పొరుగు దేశమైన పాకిస్తాన్‌పై పోరాడడం దేశానికి, పుట్టిన ఊరుకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గువ్వని నవీన్, నాయకులు మహేష్, బాలు, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

వెల్దండ: పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సింధు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఎస్‌బీఐ ఫౌండేషన్ ద్వారా టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్లస్టర్ సీహెచ్‌ఓ శ్రీనివాస్, కోఆర్డినేటర్ హనుమంతు, సజీద్ అలీ, గౌరీకుమార్, పర్యవేక్షలు మురళీ కృష్ణ, ప్రమోద్‌కుమార్, కవిత, సుమిత, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్, జహంగీర్‌బీ తదితరులు ఉన్నారు.

పరిసరాలశుభ్రత అందరి బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న స్థానికులు

కొల్లాపూర్: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని కమిషనర్ చంద్రశేఖర్‌రావు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రజలతో స్వచ్ఛతపై ఆయన ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నయూమ్, మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థిని బి. అరుంధతిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని కుడికిల్ల, సింగోటం ఆలయ ఆవరణలో ఎంబీబీఎస్ వైద్య కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను గురువారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కుడికిల్ల గ్రామానికి చెందిన బచ్చలకూర అరుంధతిని వారి ఇంటికి వెళ్లి శాలువా కప్పి అభినందించారు. అదే విధంగా వీపనగండ్ల గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలను సింగోటం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కల్వకుర్తి రూరల్: తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల రాజేందర్ కోరారు. గురువారం పట్టణంలో 110 జయంతి ఉత్సవాలు సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా కల్వకుర్తిలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం సాధన కోసం నిబద్ధతతో బాపూజీ చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. రాపోలు జ్ఞానేశ్వర్, రమేష్, ప్రసాద్, మురళి, నరసింహ, జంగయ్య, తదితరుల పలువురు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

అచ్చంపేట రూరల్: కొండా లక్ష్మణ్‌ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కోట కిషోర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో పద్మశాలి సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద కొండా లక్ష్మణ్ జయంతి వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో పర్వతాలు, శకుంతల, శ్రీనివాసులు, రాములు, గీత, హైమావతి, ప్రశాంతి, సత్యనారాయణ, వేణు, నర్సింహ, రమేష్, భానుప్రసాద్, రవికుమార్, నరేందర్, లోకేష్ పాల్గొన్నారు.